రీతిక కథ

# దర్పణం

కె. ఉదయలక్ష్మి



మబ్బులు పట్టిన ఆకాశం. ఏవిధంగా చూస్తే ఆవిధంగా కన్పించే మాయాదర్పణంలా వుంది. ఇంటికి త్వరగా చేరాలన్న ఆత్రుతతో రాజారావు చకా. చకా నడుస్తున్నాడు. సందు చివరగా రిక్షాఒకటి కన్పించింది. 'ఇదిగో చౌరస్తావరకూ వస్తావా' రిక్షా వాడ్ని అడిగాడు రాజారావు. చౌరాస్తా వరకేనా, ఇంకా ముందుకెళ్ళాల్నా బాబూ' అడిగాడు రిక్షా




పెద్దవాళ్ళందరూ బాపోత్సలలో మునిగి తేలుతుంటారని రాజారావుదో చెదరని నమ్మకం. కాని చిన్నపిల్లలు మాత్రం అతని దృష్టిలో. మోసకాళ్ళయిన పెద్దవాళ్ళు ఎక్కడినుండో వేరే రారని, తానూ అందులో భాగమేనని మరిచిపోతుంటాడు.

వాడు. "ఆ ముందుకంటే, పెద్ద దూరమేమీ ఉండదూ. (పక్కనే ఉండే సంజీవనగర్ కాలనీలో. మొదటి వీధే". పొదుపు పొంగిపోతున్న గొంతుతో చెప్పాడు రాజారావు. "ఎక్కండిబాబూ" నమ్రతగా చెప్పాడువాడు.

"ఎంతిమ్మంటావ్"

"మీకుతెలినీదేవుంది. ఒక ఐదురూపాయి లిప్పించండి బాబూ"

"ఏంటీ, అయిదా మూడిస్తాను, వస్తేరా లేకపోతే లేదు, ఏం మాకు తెలీదను కుంటున్నావా, ఎంత దూరానికి ఎంత ఇవ్వాలో లేకపోతే డబ్బులు చెట్లకు కాస్తున్నయ్యను కుంటున్నావా" రిక్షావాళ్ళ మీదా, కూలివాళ్ళమీదా తప్ప మరెవరిమీదా చెలాయించలేని అధికారంతో ... అన్నన్ని మాటలు అనవసరమయిని మర్చిపోయాడు రాజారావు. ఆఫీసులో కాంట్రాక్టు సంతకం చేయాలంటే తాను అంతకన్న ఎక్కువగా బేరాలు చేస్తానని మరచి పోయాడాక్షణంలో . రిక్షావాడేమీ మాట్లాడక పోవడంతో, వాడే పిలుస్తాడ్లే అన్నట్లు "మీరిలాగే డొక్కమాడి చావండి" అన్న చూపొకటి విసిరి ముందుకు నడిచాడు. చేతిలోని స్వీట్స్ ఫ్రూట్స్ ఉన్న బ్యాగ్‌ను ఇంకొక చేతిలోనికి మార్చుకుంటూ.

దరిదాపులో ఎక్కడా ఒక రిక్షాకూడా కన్పించ లేదు. ఇంట్లోని భార్యాపిల్లలు గుర్తుకు రావడంతో అసహనం మరింతగా పెరిగిపోసాగింది అతనిలో. ఇంటికి వెళ్ళి వాలిపోవాలన్న ఆరాటం, నడవలేని అశక్తతగా మారడంతో. కానీ ఐదురూపాయలు రిక్షావాడికివ్వడానికి అర్థంగాని శక్తేదో అతన్ని ఆపేస్తున్నట్లుగా ఉంది.

"సరే రండి బాబుగారు" రిక్షాతోసుకుంటూ వచ్చాడు, అంతకంటే గత్యంతరం లేదన్నట్లుగా రిక్షావాడు. ఎక్కికూర్చుని, " త్వరగా పోనీయ్" ఆర్డర్ పాస్ చేసేసాడు రాజారావు.

పదిహేను రోజుల తరువాత ఇపుడే ఇంటికొస్తున్నాడతను. నెలమొదట్లో సరుకులూ, సంవత్సరం మొదట్లో చీరెలూ కొనితెస్తే మరోమాట మాట్లాడకుండా, అన్నీటైముకు అందించే అన్నపూర్ణలాంటి భార్య, తనుతెచ్చిన బొమ్మలు, స్వీట్సు చూడగానే మెడచుట్టూ చేతులు వేసి గారాలుపోయే బాబూ, బేబీ గుర్తొచ్చారతని

ఎపుడెపుడు ఇంటికి వెళ్ళిపోదామా అనుకుంటుంటే ఈ రిక్షావాడికేమొచ్చిందో, ఇంత నెమ్మదిగా రిక్షాతొక్కుతున్నాడు. అనుకున్నాడు, అంత చలిలోనూ చెమటలుపట్టిన వాడిచొక్కా కనుపించక. ఏమయిందీ అన్నాడు చిరాగ్గా, రిక్షా ఆగిపోవడంతో. "'ఏదో యాక్సిడెంట్ అయిందట బాబూ ఇంకోరోడ్నుందిలెండిఅటునుండి వెళ్దాం' 'అన్నాడు.

"ఈ డ్రైవర్లకేమీ బుద్ధుండదనుకుంటా, తాగి బండితోలడం, యాక్సిడెంట్లు చేసి కాళ్ళూ, చేతులు విరక్కొట్టుకోవడం" అవసరం లేని కామెంటొకటి విసిరాడు. మొత్తం డ్రైవర్ల జాతిమీద కసి తీర్చుకుంటున్నట్లుగా, రిక్షాలో సర్దుకుని కూర్చుంటూ రాజారావు.

గతుకురోడ్డులో దిగి రిక్షాను లాగుతున్నాడు రిక్షావాడు. ఎపుడెపుడు ఇంటికెళదామా అన్న తొందర వాడిలోనూ కన్పిస్తోంది. ఇంతలో 'నాన్న' అన్న పిల్లవాడి కేక విన్పించడంతో వెనక్కు తిరిగాడు రిక్షావాడు. పడుతూ, లేస్తున్నట్లుగా పరుగెట్టుకొస్తున్నాడు సోములు, తన రెండో కొడుకు.

"ఏమిట్రా" అన్నాడు

"మనబండి మెయిన్‌రోడ్ను దగ్గరమలుపు తిరగడం చూసాను. సాయంకాలంనుంచీ మెయిన్‌రోడ్ను దగ్గిరే ఉన్నా. నువ్వెటుపోయినా; అటునుంచే అయితే నేను కనిపిస్తానని" ఆరిపోతున్న కాంతి వాడికళ్ళల్లో రాజారావును ఉలిక్కిపడేట్లు చేసింది. పెద్దవాళ్ళందరూ హిపోక్రసీతో మునిగి తేలుతుంటారనీ రాజారావుకో చెదరని నమ్మకం. కానీ చిన్నపిల్లలు మాత్రం అతని బలహీనత. మోసవాళ్ళకయిన పెద్ద వాళ్ళు వేరే ఎక్కడినుండీ రారని, అటువంటి వాళ్ళకు తానొక ప్రతినిధిననీ మరచిపోతుంటాడు. పైగా పెద్ద చేప, చిన్న చేపను తినక తప్పదనీ, అందుకే ప్రకృతి 'తందానా' అంటుందనీ, అదేదో సిద్ధాంతం చెప్పిమరీ సమర్థించుకుంటాడు. సోములు గొంతు వినపడడంతో చప్పున ఈలోకం లోనికొచ్చాడు. "ఆకలిగా ఉంది నాన్నా, చెల్లి ఎంత ఊరుకోబెడుతున్నా వినకుండా ఏడుస్తుంటే అమ్మ పంపింది. ఈరోజైనా బాడుగ దొరికితే నీదగ్గర డబ్బులుంటాయేమోనని, నూకలైనా తీను కురమ్మని" చాలా అలవాటయిన విషయంలా మామూలుగా చెప్తున్నాడు వాడు. వాడివేపు పరీక్షగా చూసాడు రాజారావు. చలిలో, చొక్కా అయినా లేకుండా, కుడిచేయి ఎడమభుజం మీదా, ఎడమచేయి కుడిబుజంమీద క్రాస్ చేసినట్లుగా వేసుకుని, ప్రకృతినే సవాలు చేస్తున్నట్లుగా ఉన్నాడు సోములు. పిల్లలు దేవుని వరాలని డబ్బెక్కువైన ప్రతివారూ పాటలు పాడతారు గానీ, ప్రస్తుతానికి ఏ దేవుని కోపానికో బలైపోయిన శాపంలా ఉన్నాడు సోములు.

"ఇంత వరకూ ఒక్క బాడుగ కూడా రాలేదు. ఇదిగో ఈ బాబుగార్ని దించోస్తాను, అందాకా నువ్వాగుడి దగ్గరకూర్చో, నేను డబ్బులు తెచ్చిస్తాను. నూకలుపట్టుకెళ్ళు, చెప్పాడు సోములు తండ్రి. ఒక్కసారిగా వాడికళ్ళు మెరిసాయోలేక మబ్బుపట్టిన ఆకాశం మెరిసిందో అర్థంకాలేదు రాజారావుకు. ఆనందంగా ప్రక్కకు తప్పుకున్నాడు వాడు. మొదటిసారిగా మామూలు గొంతుతో అడిగాడు రాజారావు, 'నీపేరేంటి' అని రిక్షావాడ్ని.

"రత్తాలండీ"

"ఎంతమందీ పిల్లలు" ఏగంపెడుమందో ఉండి తీరతారన్నట్లు వ్యంగ్యంగా అడిగాడు.

"ఎంతోమందా, ఉన్న ఇద్దరి ఉసురేపోసుకుంటున్నానండి, ఒక్కపూట కూడా తింటిపెట్టలేక' ' దాచుకున్నా దాగని దుఃఖం సుడులు తిరుగుతోంది వాడిగొంతులో.



మొదటసారిగా తనలోని మనిషిమేలుకుంటున్నట్లుగా అన్పించింది రాజారావుకు. 'ఎక్కడా మీయిల్లు' అడిగాడు.

పక్కనే ఉన్న కాలనీ పేరేదో చెప్పాడు.

"నువ్వెపుడు వెళ్తావు ఇంటికి"

"ఆఖరాట అయిపోయినాక వెళ్తానండి"

"మరి డబ్బులెవరికిచ్చి పంపిస్తావు"

"మా సోములుకిస్తానండి. నూకలు తీసుకుని వాడెళతాడు ఇంటికి ఏంటీఇంతచీకట్లో వాడొక్కడే వెళతాడా, అసలిక్కడికి ఏమైనా బండ్లుంటాయా' ' అడిగాడు రాజారావు. "ఏమీ ఉండవండి. మరినాతోపాటే తీసుకెళ్ళడానికి, వాడు పసోడు కదండీ, నిదరపోతాడు, అసలే మూడురోజులుండీ అన్నంలేదు వాడికి" తనసంగతి మర్చిపోయినట్లు. అభిమానాన్ని చంపుకుంటున్నట్లుగా చెప్పాడు రత్తాలు. కళ్ళు తెరుచుకుంటునట్లుగా అన్పించింది రాజారావుకు. పదేళ్ళొచ్చినా, కనీసం బాత్‌రూముకు వెళ్ళాలన్నా తనో, సునందో తోడుంటారు బాబుకు, బేబీకి. అలాంటిది. ఎనిమిదేళ్ళ పసివాడు, చొక్కా అయినా లేకుండా, చీకట్లో, ఈ చలిలో వణుక్కుంటూ, ఇంటికెళితే వేడి, వేడి గంజితాగోచ్చన్న ఆశతో పరుగెట్టడం వళ్ళు జలదరించిందతనికి. ఎక్కడో ఉన్న మానవత్వం కన్నీళ్ళరూపంలో కరికినికొ ప్రయత్నించింది. కన్నీళ్ళు కడుపునింపవని బుద్ధి హెచ్చరించింది.

"ఇదే ఇల్లు ఆపేయ్యి" చెప్పాడు రాజారావు. జేబులోని పర్సుతీస్తూ, ఎపుడు అతను ఐదు రూపాయిలిస్తాడా ఎగిరెళ్ళి సోములు కివ్వాలన్నట్లుగా ఉన్నాడు రత్తాలు. "చిల్లర లేదుబాబూ, బోణీమీదే" చేతిలోఉంచిన ఇరవై రూపాయల నోటు చూస్తూ చెప్పాడు రత్తాలు.

"ఉంచుకో నువ్వుకూడా ఇపుడే ఇంటికెళ్ళి అన్నంతిను, నేనూ కారుల్లో తిరిగే మారాజును కాదు. మోసపు ముసుగును బలవంతంగా కప్పుకున్న మధ్యతరగతి మనిషిని, ఇంతకన్న ఇవ్వలేను ఉంచుకో, పిల్లలికి అన్నంపెట్టు" అన్నాడు రాజారావు, బ్యాగ్‌లోని పళ్ళను రత్తాలు చేతిలో పెట్టి. జీవితంలో బ్రతకడం నేర్చిన తరువాత తనుచేసిన మొదటి మంచిపనిఅదేనని గర్తు చేసుకుంటూ గేటు తీసాడు.